


# ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు
## సిపి డాక్టర్ అనురాధ

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. అదివారం అమె మాట్లాడుతూ ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ,సీసీ రోడ్లపై నడపడం మూలంగా రోడ్లు చెడిపోతున్నాయని..ట్రాక్టర్‌లను కేజీ వీల్స్‌తో బీటీ,సీసీ రోడ్లపై నడిపే వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వాలు ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేస్తే కొందరూ ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడంతో రోడ్లు ధ్వ ంసం అవుతున్నాయని ట్రాక్టర్లను కేజ్ వీల్స్‌తో రోడ్డుపై నడపొద్దన్నారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకుంటమన్నారు. ట్రాక్టర్ యజమానులు బాధ్యతా యుతంగా నడుచుకొని ట్రాక్టర్ ట్రాలీలలో క్రేజ్ వీల్స్ తీసుకొని వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవాలన్నారు.

## తారా కళాశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు

**సంగారెడ్డి టౌన్, జులై 7, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సర డిగ్రీలో అడ్మిషన్‌లు ఈ నెల 8వ తారీఖు నుంచి ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. తారా కళాశాలకు మొదటి ప్రాదాన్యతను ఇచ్చి దోస్తు మూడవ ఫేసులో అడ్మిషన్లు వచ్చిన విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్‌లో పెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకున్నప్పుడే వారికి సీటు కేటాయించడం జరుగుతుందన్నారు. దోస్తు 3వ ఫేసు నందు అడ్మిషన్ వచ్చిన విద్యార్థులు విధిగా ఆన్‌లైన్ సెంటర్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఈ నెల 11వ తారీకు వరకు చేసుకోవాలన్నారు. దోస్తు మొదటి, రెండవ, మూడవ ఫేస్‌లో తారా కళాశాలలో సీటు వచ్చి ఆన్‌లైన్ సెల్ఫు రిపోర్టింగ్ చేసుకున్న విద్యార్థులు సిసిఈ, ఓటిపి వచ్చిన తరువాత రేపటి నుంచి 12వ తారీఖు వరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు (టీసి, నాలుగవ తరగతి నుంచి ఇంటర్ వరకు బోనాఫయిడ్‌లు,ఎస్ఎస్‌సి మెమో, ఇంటర్మీడియట్ మెమో,కుల, ఆదాయ, ఆధార్‌కార్డులతో పాటు రెండు సెట్ల జికార్సు కాపీలను తీసుకుని కళాశాలకు చేరుకుని అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపల్ సూచించారు. విద్యార్థులు ఇబ్బంది పడితే 998942298/ 7989239115లను సంప్రదించాలన్నారు.

## శాకాంబరిగా వనదుర్గమ్మ దర్శనం





శాకాంబరి దేవి రూపంలో పూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత, తరలివచ్చిన భక్త జనం

**పాపన్నపేట, జులై 7, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను ఆషాడ మాసం మొదటి ఆదివారాన్ని పురస్కరించుకుని అమ్మవారిని రకరకాల కూరగాయలతో శాకంబరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ పిల్లాపాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఏడుపాయల ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆలయ సిబ్బంది రవివీర్‌కుమార్ సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళిధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి అమాయకుడి బలి

**పాపన్నపేట, జులై 7, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి అమా యకుడు బలైన సంఘటన మండల పరిధిలోని అర్కెల గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... అందోల్ మండలం పోసానిపల్లి గ్రామానికి చెందిన మన్నె మహేష్ (32) పాపన్నపేట మండలం సీతనగరం గ్రామానికి చెందిన లంగగి సునీతను వివాహం చేసుకున్నాడు. అదే గ్రామానికి చెందిన జేఎల్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి మహేష్‌ను అనదికారికంగా తన బినామి ఉద్యోగిగా పెట్టుకుని నెలకు 4వేల రూపాయలు అందిస్తూ వస్తున్నాడు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉత్పన్నమయితే మహేష్ విద్యుత్ స్థంబాలు ఎక్కి సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నాడు. ఇందులో భాగంగా శనివారం అర్కెలలో ఓ విద్యుత్ స్థంభం వద్ద మరమ్మత్తు పనులు చేయాల్సి రావడంతో 11కెవి లైన్ ఎల్‌సి తీసుకుని మహేష్ విద్యుత్ స్థంభం ఎక్కి మరమ్మత్తు పనులు చేస్తున్న తరుణంలో 11కెవి లైన్ పక్కనే ఉన్న హై టెన్షన్ నుంచి విద్యుత్ సరఫరా కావడంతో మహేష్ విద్యుత్ షాక్‌కు గురై స్థంబం పైనుంచి కిందపడిపోయాడు. మహేష్‌ను చికిత్స నిమిత్తం మెదక్ తీసుకుపోయి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు మహేష్‌కు కొడుకు, కూతురు, భార్య ఉన్నారు.

## పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోని అధికారులు
### -చెడిపోయిన పరికరాలకు కరువైన మరమ్మత్తులు



సిద్దాపూర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

**సదాశివపేట, జులై 7, ప్రభాతవార్త:** గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలను అధికారులు పట్టించుకోకపోతుండటంతో వనాలు నిరుపయోగంగా మారిపోయాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని సిద్దాపూర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని పల్లె ప్రకృతి వనాన్ని అనిల్ పరిశీలించి విలేఖరులతో మాటాడారు. గత ప్రభుత్వం పట్టణంలో పల్లె ప్రకృతి వనాలను నేటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వనంలోని అనేక పరికాలను మరమ్మత్తు దిశలో ఉండటంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు. ప్రజల నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు ప్రజలకు మాత్రం సేవచేయడంలో విఫలమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రకృతి వనాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు సేదతీరుతారని, అందుకు మున్సిపల్ అధికారలు వనాలు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అనిల్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్, మహేష్, ఫోరోజ్, నరేందర్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి: పేకాట రాయుళ్ల అరెస్టు

**కంగ్టి, జూలై 7 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామంలో పేకాట ఆడుతున్న నమ్మదగ్గ సమాచారంతో కంగ్టి పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఆదివారం కంగ్టి ఎస్.ఐ. విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని ముర్కుంజల్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఏడుగురుని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వీరి దగన్గర రూ.20 వేలు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీ నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడుతున్న ఉప్పరి సాయిలు తండ్రి కాశీరాం, పీర్ల దత్తు తండ్రి గుండేరావు, బిరిదార్ శ్రీకాంత్ తండ్రి శివయ్య, హధనూర్ హన్మంతు తండ్రి శరణప్ప, పట్లోళ్ల ఉమాకాంత్ తండ్రి శ్రీశైలం, సాయిగోండ తండ్రి మల్గోండ, నర్మలే గంగాధర్ తండ్రి నారాయణలు పేకాట ఆడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ ఎవరైనా ఆయా గ్రామాల్లో పేకాట ఆడినట్లయితే సమాచారం ఇవ్వాలని అన్నారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# మాదిగల ఆత్మగౌరవ పండుగ..

- అసెంబ్లీని సైతం ఉద్యమాలతో స్తంభింపజేసిన ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమే
- దండోరా ఉద్యమం చూసే తెలంగాణ ఉద్యమం మొదలైంది
- వర్గీకరణే మా అంతిమ లక్ష్యం
- ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్



జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, జూలై7 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దండోర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ 1994 జూలై 7న కుల ఉద్యమంగా ప్రారంభమైన దండోరా ఉద్యమం నేడు ఎన్నో ఉద్యమాలకు బాసటగా నిలిచిందని, మాదిగ జాతి ఆస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం పురుడు పోసుకున్న దండోరా ఉద్యమం, ఏబీసీడీ వర్గీకరణ జరగాలన్న ఏకైక డిమాండ్‌తో ప్రారంభమైన అటువంటి ఉద్యమం ఆ పరిధి దాటి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగల స్థితికి చేరుకుందన్నారు. 30 ఏళ్లుగా చాలా రకాల పోరాటాలు జరిగాయని, కానీ ఇప్పటి వరకు అసెంబ్లీని ఏ కుల సంఘం, ఏ ప్రజా సంఘం స్తంభింప చేయలేదని, కానీ ఎమ్మార్పీఎస్ అసెంబ్లీని ముట్టడించి ఎమ్మార్పీఎస్ జెండాలు అసెంబ్లీపై ఎగురవేశామన్నారు. ఎమ్మార్పీఎస్ (మాదిగ దండోరా) ఉద్యమం చేస్తుందంటే ముఖ్యమంత్రులే రెడ్ అలర్ట్ ప్రకటించిన రోజులు ఉన్నాయని, అట్లా కొన్ని హక్కులు సాధించుకున్నామని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెద్దదిక్కుగా ఎమ్మార్పీఎస్ ప్రభుత్వంపై యుద్ధభేరి మోగించి పింఛన్ల పెంపును సాధించిందన్నారు. ఆరోగ్యశ్రీ సాధించామని, ఎక్కడ అన్యాయం జరిగిన న్యాయం కోసం ముందు నడిచేదే దండోరా ఉద్యమం అని మరోసారి గుర్తు చేశారు. దండోరా ఉద్యమం చూసి తెలంగాణ ఉద్యమం మొదలైందని, ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని, అందుకు దండోరా ఉద్యమకారులుగా గౌరవపడుతున్నామన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయంగా నిలిపిందని, జాతి అభివృద్ధి లక్ష్యంగా గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎంతోమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. దండోరా ఉద్యమంలో మాదిగ అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా మాదిగలను విద్య వైపు, జాతిని అక్షరాల వైపు నడిపించే విధంగా పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో జాతిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా దండోరా ఉద్యమం పనిచేస్తుందన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నత స్థాయిలో నిలపాలనే ఉద్దేశంతో దండోరా ఉద్యమం కొనసాగుతుందని వారు తెలియజేశారు. భవిష్యత్తులో మాదిగలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా ఉద్యమ కార్యాచరణ ఉంటుందని, నాయకులు సిద్ధంగా ఉండాలని వారు జాతికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బాయిగడ్డ రమేష్, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ, చినిగారి శ్రీనివాస్, నర్సింలు, చిన్నిగారి ప్రతాప్, పుర్ర జాన్, బంగారిగల్ల శ్రీకాంత్, పుర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో..**

**కొల్చారం, జూలై7 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్కెల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ, మందకృష్ణ మాదిగ 60వ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వర్గీకరణ సాధించే వరకు మా పోరాటం ఆగదని, ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి వర్గీకరణ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ మాజీ సర్పంచి గోదావరి, పోలీస్ సూరి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ శ్రీశైలం, ఎమ్మార్పీఎస్ కిష్టాపూర్ సీనియర్ నాయకులు అరికెల బాలయ్య, సొసైటీ డైరెక్టర్ చిట్యాల పోచయ్య, వరిగుంతం నాగరాజు, చిట్యాల శేఖులు, తోశ దేవయ్య, తోష నవీన్, సుధాకర్, కరుణాకర్, ఏగొండ, బాలకృష్ణ, ప్రేమ్ కుమార్, బాను, సురేష్, నాగరాజు, జుర్ర సంతు, రాజేష్‌గౌడ్, రేలమడుగు పోచయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో..**

**జహీరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 30వ వసంతలోకి అడుగిడీన సందర్భంగా ఆదివారం పట్టణంలోని జాతీయ రహదారిపై అతిథి గృహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగా అధ్యక్షతన జందా పండుగను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్పీ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం హాజరై జండాను ఆవిష్కరించారు. రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంది కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి నోటిని తీపిచేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేందాస్, రాంచందర్, జైరాజ్, వరాలు, స్వామిదాసు, మోజేస్, శివకుమార్, రవీందర్, సందీప్, బండి మోహన్, శివప్ప వసంత్, మధు, సునీల్, ముర్గల్, సంపత్, మున్నా, చిన్న, తులసిరామ్ రాథోడ్, ఎంజెఫ్ నాయకులు కే నవీన్‌కుమార్, నర్సింలు, ఉల్లాస్, సురేష్, రవికుమార్, శ్యామ్, సుకుమార్, కిట్టు, సుధీప్ కుమార్, సుందర్, విజయ్, ప్రేందాస్, విల్సన్, లవన్, నాగేష్, విజయ్, అమల్ రాజ్, అగస్టీన్, చిన్న, రాజేందర్ తరుణ్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 30వ వసంతలోకి అడుగిడీన సందర్భంగా ఆదివారం పట్టణంలోని జాతీయ రహదారిపై అతిథి గృహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగా అధ్యక్షతన జందా పండుగను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్పీ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం హాజరై జండాను ఆవిష్కరించారు. రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంది కృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి నోటిని తీపిచేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేందాస్, రాంచందర్, జైరాజ్, వరాలు, స్వామిదాసు, మోజేస్, శివకుమార్, రవీందర్, సందీప్, బండి మోహన్, శివప్ప వసంత్, మధు, సునీల్, ముర్గల్, సంపత్, మున్నా, చిన్న, తులసిరామ్ రాథోడ్, ఎంజెఫ్ నాయకులు కే నవీన్‌కుమార్, నర్సింలు, ఉల్లాస్, సురేష్, రవికుమార్, శ్యామ్, సుకుమార్, కిట్టు, సుధీప్ కుమార్, సుందర్, విజయ్, ప్రేందాస్, విల్సన్, లవన్, నాగేష్, విజయ్, అమల్ రాజ్, అగస్టీన్, చిన్న, రాజేందర్ తరుణ్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్కెల ప్రవీణ్ కుమార్



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో జండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

## మట్టి స్నానం మహా ఆరోగ్యం
### ఆచార్యులు యోగా వంశీకృష్ణ

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మట్టి స్నానంలో మహా ఆరోగ్యం అని అచార్యులు యోగా వంశీకృష్ణ అన్నారు. అది యోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ అధ్వర్యంలో అదివారం జిల్లా కేంద్రంలోని వయోలా గార్డెన్‌లో యోగా గురువులు బొజ్జ అశోక్,ఎలిగేటి కృష్ణమూర్తి, పెద్ది మనోహర్ అధ్వర్యంలో మట్టి స్నాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన వారిచే మొదట సూక్ష్మ యోగా అసనాల సాధన చేయిస్తూ ఉపయోగాలను వివరించారు. మట్టి స్నానం వలన కలిగే ఉపయోగాలను బోధించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారు మట్టి స్నానం చేశారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ పురాతన కాలంలో నుంచి మట్టి స్నానం అచరించే వారన్నారు. అధునిక కాలంలో అనేక చర్మ సమస్యలతో ఇబ్బందులకు గురువుతున్న వారు మట్టి స్నానం అచరించడంతో ఉపసమనం లభిస్తుందన్నారు. మట్టి స్నానంతో శరీర ఉష్ణోగ్రత తగ్గించడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సిద్ది రాములు, తుల్జపూర్ వినోద్ కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యోగా గురువు మట్టి స్నానం నిపుణులు గురుజీ, శ్రీనివాస్,ప్రభుదాస్,రమేష్‌బాబు,బాపురెడ్డి, రవికుమార్, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, రామచంద్రం,రాజిరెడ్డి, శ్రీనివాసచారి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీహరి, చంద్రం, రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం అది యోగి పరమేశ ్వర యోగా ఫౌ ండేషన్ శిక్షకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



మట్టి స్నానం చేసిన దృశ్యం



సామూహిక సూర్య నమస్కారాలు చేస్తున్న దృశ్యం

## సూర్యనమస్కారాలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు

**సిద్దిపేట అర్బన్, జూలై 7,ప్రభాతవార్త :** వా ్యస మహర్షి యోగా సొసైటీ, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు రూబీ నెక్లెస్ రోడ్డుపై అదివార ం 108 సామూహిక సూర్య నమస్కారాల సాధన ఘనంగా నిర్వహించారు. యెగా గురువు, నేషనల్ మెడలిస్టు తోట సతీష్ నేతృత్వంలో యోగ సాధకులు ఉత్సాహంగా అవిశ్రాంతంగంగా 108 యోగా సూర్య నమస్కారాలు చేసి ఇది సులభమని సందేశాన్ని ఇచ్చారు. సూర్యనమస్కారాలు మానసిక, శారీరక అరోగ్యానికి ఈ సాధన ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎలాంటి పరికరాఉల లేకుండా సాధన చేయవచ్చునని నిర్వహకులు సూచించారు. ఈ సాధనలో అధిక బరువు, నిద్రలేమి, అజీర్ణం, ఎసిడిటి, మలబద్ధకం వంటి అనారోగ్యాలు దూరం అవుతాయన్నారు. ప్రతి నెల ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు తోట సంధ్య, గంగాపురం శ్రీనివాస్, భారత్‌స్వాభిమాన్ ట్రస్టు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఉలు, నర్సింలు, సురేష్, బసవరాజు, అనంద్, వేణు,వీరేశం, సాయితేజ, వనజ, మంజుల, చందన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

**బెజ్జంకి, జూలై 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్వర్యంలో అదివారం పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలను అందంగా ముస్తాబు చేసి ప్రధాన వీధుల్లో డప్పుచప్పుళ్లతో శివసత్తుల అటపాటలతో బోనాలను ఊరేగించి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. అలాగే మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బెజ్జంకి పద్మశాలి సంఘం అధ్యక్షులు బూట్ల సూర్యప్రకాష్,వడ్డెపల్లి మల్లేశం, చేరాల రవీందర్, బూట్ల శ్రీపతి, తాజా మాజీ సర్పంచ్ వేనపల్లి మంజుల శ్రీనివాస్, వెల్ది సత్యనారాయణ, కొండ మల్లేశం, చౌటపల్లి లక్ష్మణ్, కోట హనుమాన్లు, కాశీ, బొల్లి సత్తయ్య, పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూరి జగన్నాథ రథోత్సవం
### స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ రఘునందన్‌రావు

**పటాన్‌చెరు,జూలై 7,ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పూరి జగన్నాథ రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి రథోత్సవాన్ని ప్రత్యేక అలంకరణతో ముస్తాబుచేసి వైభవంగా ఊరెగించారు. భక్తులు భారీ సంఖ్యలో హజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ముఖ్య అతిధిగా హజరై స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామి వారి కృపతో భక్తులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.



# 15న సెక్రటేరియేట్ ముట్టడి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూలై 7 ప్రభాతవార్త:** సమగ్ర కులగణన, రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం ఈ నెల 15న సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు నివ్వడంతో పాటు కామారెడ్డి, యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మధ్నాహ్నా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛలో సెక్రటరియేట్ వాల్ పోస్టర్‌ను ఆర్. కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర కులగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6నెలలు గడిచినా ఎందుకు కాలయాపన చేస్తుందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కొనుగోలు చేసి తన సీటును పదిలం చేసుకునే పనిలో సీఎం పడ్డారని ఆరోపించారు. సమగ్ర కులగణన, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కోసం ఇటు బీసీ జనసభ, అటు నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా సీఎం ఏ మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మెడలు వంచి వాగ్దానాలను అమలు చేయించాలంటే, జులై 15న జరిగే సెక్రటేరియేట్ ముట్టడిని సంఘాలు అన్ని జయప్రదం చేయాలని కోరారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు లోడంగి గోవర్ధన్, అల్లంపల్లి రామకోటి, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, కొంపల్లి రాజు, ఒ.యూ విద్యార్థి నాయకుడు లింగం శాలివాహణ, కొంగర నరహరి పాల్గొన్నారు.

# మంత్రముగ్ధులను చేసిన రమాదేవి గాంధారీస్వగతం

**రవీంద్రభారతి, జూలై 7 ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డాన్స్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రఖ్యాత నాట్యగురువు, సంస్థ డైరెక్టర్ కళాశ్రీ డా. పి.రమాదేవి స్వీయ కొరియోగ్రఫీలో గాంధారీ స్వగతం కూచిపూడి నృత్యరూపకం ఆహుతు లను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం మీనాక్షి అమ్మ మనువరాలు ఎ.పి.నివేదిత నాయర్ సోలో నృత్యప్రదర్శన నయనానందకరం గావించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. వేదాంతం రామలింగశాస్త్రి విశిష్ట అతిథులు పద్మశ్రీ ఉమామహేశ్వరి, డా. మామిడి హరికృష్ణ, యజ్ఞకంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు,

కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. కళాకృష్ణ, సంస్థ డైరెక్టర్, డా. పి.రమాదేవి తదితరు లతో కలిసి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ నాట్యగురువు డా. భాగవతుల సేతురాం దంపతులను ఘనంగా సత్కరించి ప్రఖ్యాత నాట్యగురువు డా. రమాదేవి తల్లి పేరుమీద నెలకొల్పి గత 8 సంవత్సరాలుగా నృత్యకళలో నిష్ణాతులకు అందజేస్తున్న అవార్డు మీనాక్షి అమ్మ పురస్కారం 2023ను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. కళాశ్రీ డా. పి.రమాదేవి కూచిపూడి కళాభ్యున్నతికి చేస్తున్న సేవలు, శిష్యులను అద్భుత కళాకారులుగా తీర్చిదిద్దడంతోపాటు తల్లి మీనాక్షి అమ్మ పేరున స్థాపించి పురస్కారాన్ని గత 9ఏళ్లుగా ప్రదానం చేయడాన్ని ప్రశంసించారు.

# నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న వారిపై ఉక్కుపాదం

**నగరంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా నిషేదిత ఈ-సిగరెట్లు**
**ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు...రూ.8లక్షల విలువైన పరికరాలను స్వాధీనం**



**హైదరాబాద్ జూలై 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిషేదిత ఈ-సిగరేట్ల విక్రయిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించడంతో చట్టపరంగా తీసుకునే చర్యలు ప్రారంభమైంది. హైదరాబాద్ నగరంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా నిషేదిత ఈ-సిగరేట్లు విక్రయిస్తున్న తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ జాఫర్(25) సమాచారం అందడంతో అరెస్టు చేసి నిందితుడి నుంచి రూ.8లక్షల విలువైన ఈ-సిగరెట్ల పరికరాలను స్వాధీనంచేసుకున్నారు. టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ వివరాలు వెల్లడించరు. విద్యార్థికో కోడ్ కేటాయించి వీటిని చేరవేస్తున్నట్లు టీజీన్యాబ్ పోలీసులకు సమాచారం అందగానే డిఎస్పీ చల్లా శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, ఎస్‌ఐ షేక్ బురాన్, కాలాపత్తర్ పోలీసులతో కలిసి గుట్టుచప్పుడు కాకుండా దాడులు నిర్వహించి గుట్టురట్టుచేశారు. ప్రధాన నిందితుడు మహ్మద్ జాఫర్ బైక్‌ట్యాక్సీ డ్రైవర్ నగరంలోని షేక్‌పేట్ నివాసి అయిన అహ్మద్‌తో కలిసి విద్యార్థులను ఈ-సిగరేట్‌ల ద్వారా ఆకట్టుకునే విధంగా విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. అహ్మద్‌తో కలిసి విద్యార్థులకు ఈ-సిగరెట్లు చేరవేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రముఖ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు పేరు రాస్తే దొరికిపోతారనే ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి ఒక్కో కోడ్ కేటాయించారు. ఈ-సిగరేట్ల విషయంలో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు సృష్టించి వివిధ రకాల బ్రాండ్లతో పిల్లలకు దగ్గరయ్యారు. ఈ-సిగరేట్లు, వేప్స్ కొనుగోలు చేసే వారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపి కేటాయించి కోడ్, సందేశంతో సరిపోల్చుకున్నాకే రంగంలోకి దిగుతున్నారు. పోలీసుల కంటపడకుండా విద్యార్థులు సూచించిన ప్రాంతాల్లోనే అందజేస్తున్నారు. యూపిఐ వాలెట్ ద్వారా నగదు లావాదేవీలు చేస్తున్నారు. టీజీన్యాబ్ ఫోన్ నెంబరుకు వచ్చిన సమాచారం ఆధారంగా నిఘా ఉంచిన పోలీసులు జాఫర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నివాసంలో 538 ఈ-సిగరేట్, వేప్స్ రూ.500కు కొనుగోలు చేసి రూ.2వేలు, రూ.3వేలకు విక్రయిస్తున్నారు. ఈ సిగరేట్లకు అలవాటుపడిన పిల్లలు మరింత కిక్‌కోసం తర్వాత గంజాయికి అలవాటుపడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. నగరాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు మత్తుపదార్థాల సమాచారాన్ని 8712671111 నెంబరుకు సమాచారాన్ని అందించాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ వరకు భారీ ర్యాలీ

**రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ళు..పాత రోజులు గుర్తు చేసుకున్న స్థానికులు**

**వంజగుట్ట, జూలై 7 (ప్రభాతవార్త):** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు ఏపీ సీయంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారిగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేస్తున్న సందర్భంగా నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుండి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేయుచున్న సందర్భంగా అభిమానులు వందలాదిగా ఎదురేగి ఘన స్వాగతం పలికారు. జూబ్లీహిల్స్ నివాసం నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కాన్వాయ్ ట్రస్ట్ భవన్ సమీపానికి చేరుకునే సమయంలో టీటీడీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా ఎదురేగడమే కాకుండా మహిళలతో బోనాలు ఎత్తించి సాంప్రదాయబద్ధ రీతిలో స్వాగతం పలికారు. డబ్బు వాయిద్యాలు, బాణా సంచా పేలుళ్ళతో బంజారాహిల్స్ ప్రాంతం అంతా మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ పోలలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. చాలా కాలం తర్వాత ట్రస్ట్ భవనన వద్ద సందడి వాతావరణం కనిపించిందని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం అభిమానులు ట్రస్ట్ భవన్ వద్దకు చేరుకుని తమ అభిమాన నాయకుడిని చూసి కేరింతలు కొట్టారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

**పేట్‌బషీరాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ ధర్మేశ్ కథనం ప్రకారం ఎపికి చెందిన దండు అప్పల్ రాజు(42) భార్య రాజేశ్వరితో పాటు తన ఇద్దరు పిల్లలతో కలిసి గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చి దూలపల్లిలో అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటూ వృత్తిరీత్యా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అప్పల్ రాజు మద్యానికి బానిసకావడంతో ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ ఆసుపత్రికి తరలించి, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వైభోగం అమ్మవారికి తొలిబోనం

**భక్తిశ్రద్దలతో ప్రారంభమైన గోల్కొండ బోనాల జాతర...పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్. ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల నృత్యాలు... లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనసందోహం... చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్న భక్తులు.**

**మెహిదీపట్నం, జూలై 7, ప్రభాతవార్త :** భాగ్యనగరం బోనమెత్తింది. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన శ్రీ జగదాంబిక మహం కాళి అమ్మవారికి తొలిబోనం సమర్పణతో బోనాలు ఉత్సవాలు నగరంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆదివారం లంగర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన శ్రీగోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవానికి దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మొదట పాతబస్తీ లాల్‌దర్వాజకుచెందిన గాజుల అంజయ్య ఆధ్వర్యంలో బంగారు బోనం సమర్పించడంతో రాష్ట్ర మంత్రులు బంగారు బోనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి జోగిని శ్యామలకు ఎత్తారు. అనం తరం లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ తొట్టెలకు, తొలిబోనంగా పిలిచే నజర్ బోనా లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. దీంతో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల నృత్యాలు, డప్పువాయిద్యాలు, భక్తజనసందోహం నడుమ తొట్టెల ఊరేగింపు లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండ కోట వరకు సాగింది. గోల్కొండ చోటా బజార్‌లోని అనంతచారి ఇంట్లో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి షావలో అక్కడ నుంచి ఊరేగింపుగా కోటపైకి తరలించారు. భక్తులతో గోల్కొండ కోట కిక్కిరిసిపోవడంతో గోల్కొండ పరిసర ప్రాంతాలన్ని ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్నాయి. లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనసందోహం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.

### భారీ తొట్టెల ఊరేగింపు...

గోల్కొండ బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకొచ్చే తొట్టెలను గౌళిపుర నుంచి తీసుకురావడం జరిగింది. సంప్రదాయం ప్రకారం గత 40 సంవత్సరాలుగా భారీ తొట్టెలను తయారు చేసి గోల్కొండ బోనాలకు సమర్పించడం జరుగుతుందని నిర్వాహకులు ప్యారసాని ప్రకాష్ తెలిపారు. ఈ తొట్టెలు 5 ఫీట్ల వెడల్పు, 30 ఫీట్లఎత్తుఉందన్నారు. దీనిని తయారు చేయడానికి 15 రోజులు పడుతుందని తెలిపారు.

### భారీ పోలీస్ బందోబస్తు.

ప్రతిష్టాత్మకమైన బోనాల ఉత్సవాల కోసం సౌత్ అండ్ వెస్ట్ జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా 650 మంది పోలీసు సిబ్బందితోపాటు, నలుగురు ఏసీపీలు, 25 మంది సీఐలు, 55 మంది ఎస్ఐలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, మఫ్టీ పోలీసులు, అశ్వకదళం, 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు కోటపై వెళ్లేందుకు భారీకేడ్లు, మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేశామని వివరించారు.

### తాగునీటి సదుపాయం, ముస్లిల స్వాగతం

లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండ ప్రధాన రహదారి వెంట బోనాల జాతరలో పాల్గొన్న భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ జల మండలి ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి ప్యాకెట్లను అందజేయగా, గోల్కొండ శ్రీ జగదాంబిక మహం కాళి దేవాలయ బోనాల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను అందజేశారు. ఫతేదర్వాజ వద్ద ఉన్నటువంటి దర్గా వద్ద ముస్లీం సోదరులు బోనాల ఉత్సవాలకు స్వాగతం పలికి సోదరభావం చాటుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలలో దేవాలయ కమిటీ చైర్మన్ కె.అరవింద్ మహేష్ కుమార్, కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్, వివిద శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

**మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్**



మహాకాళీ ఆలయంలో ఘటోత్సవాన్ని ప్రారంభించిన మంత్రులు కొండా,పొన్నం.

**బేగంపేట, జూలై 7, ప్రభాతవార్త :** తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబైంది. నగరంలో ఆషాడ మాసంలో నెల రోజుల పాటు అంగ రంగ వైభవంగా బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆదివారం లష్కర్ బోనాల జాతరలో భాగంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఆషాడబోనాల మహోత్సవాలలో మొదటి ఘట్టం, ఘటోత్సవం, ఎదుర్కోలు ఉత్సవాలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ప్రారంభించారు. ముందుగా శ్రీఉజ్జయినీ మహంకాళీ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల కోసం ఈ ఏడాది ప్రభుత్వం 20 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు చెప్పారు. ప్రజలంతా బోనాల ఉత్సవాలకు సహకరిస్తేనే పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని అన్నారు. ఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర ఉత్సవాలు తొలి ఘట్టం ఘటాల ఊరేగింపును ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు ప్రారంభించారు. అమ్మ వారి అలంకార వస్తువులను మంత్రుల చేతుల మీదుగా అందజేసారు. గతం కంటే ఘనంగా ఉత్సవాలను నిర్వహించేందుకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలియజేసారు. ఘటాల ఊరేగింపులో మంత్రి పొన్నం ప్రభాకర్ ఒగ్గు డోలు కొట్టి భక్తుల్లో ఉత్సాహం నింపారు. మంత్రులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఉదయం వేణుమాధవ శర్మ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతి స్వామి ఆధ్వర్యంలో ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మహాకాళీ అమ్మ వారు, మాణిక్యాల మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారి ని దర్శించుకునేందుకు ఆలయానికి పోటెత్తారు.

### అంటు రోగాల నుంచి కాపాడాలని కోరుతూ ....

అంటు రోగాల నుంచి మమ్మల్ని చల్లంగా కాపాడు తల్లీ అంటూ భక్తులు బోనాల ఉత్సవాల్లో అమ్మ వారిని దర్శించుకుని బోనం సమర్పించి వేడుకుంటారు. పసుపు, కుంకుమ, వేప మండలతో అలంకరిం చిన మట్టి కుండలో బోనం (అన్నం) పెట్టి గ్రామ దేవతలకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.

### బోనం...

భోజనం ప్రకృతి, బోనం వికృతి. బోనం అంటే భోజనం. ప్రజలు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్త కుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామ దేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్న ముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వె పెట్టి బోనం జ్యోతి వెలిగించి జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. వేట పోతు మెడలో వేప మండలు కట్టి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా అమ్మ వారి ఆలయానికి తరలి వెళ్లి బోనం సమర్పిస్తారు. ఇలా బోనాల సమర్పించడం వల్ల దేవతలు శాంతించి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### 1814 నుంచి లష్కర్ బోనాలు...

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో 1814 నుంచి బోనాల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈనెల 21న బోనాలు, 22న భవిష్యవాణి(రంగం) కార్యక్రమం, అంబారీపై ఊరేగింపు, ఫలహారాం బండ్ల ఊరేగింపులు ఉంటాయి.

ఘటం.....

అమ్మ వారి ఆకారంలో అలంకరించిన రాగి కలశాన్ని ఘటం అని అంటారు. సాంప్రదాయక వస్త్రధారణ, ఒంటిపై పసుపు కలిగిన పూజారి ఈ ఘటాన్ని మోస్తాడు. పండుగ మొదటి రోజు నుంచి చివరి రోజు నిమజ్జనం దాకా ఈ ఘటాన్ని డప్పుల మేళ తాళాల నడుమ రోజుకో ప్రాంతంలో ఊరేగింపు నిర్వహిస్తారు. అమ్మ వారిని చూసేందుకు రాలేని భక్తులు తమ వీధిలోకి వచ్చే అమ్మవారి రూపాన్ని దర్శించుకునే అవకాశం ఘటం ఊరేగింపుతో వారికి కల్పిస్తారు.

# మందులు కొనలేక ... రోగాలు తగ్గక

**ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత**
**ప్రైవేట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి**
**అంచనాలకు మించి రోగుల తాకిడి**




**హైదరాబాద్, జూలై 7 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులతో ప్రజలు పడుతున్న అన్ని ఇన్నికాదు. రోగాలతో బాధలు పడుతుండగా మరో వైపు రోగాలుతగ్గించుకోవాలంటే వందలాది రూపాయలు వెచ్చించి రోగాన్ని నయం చేసుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. ఆర్థికంగా ఉన్నవారు ఇలాంటి వాటిని ఎదుర్కొంటున్నప్పటికి నిరుపేదలు మాత్రం రోగాలలో సహవాసం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి కదాని వెళితే అక్కడా మందుల కోసం వందలాదిరూపాయలు వెచ్చించాల్సి న పరిస్థితి. పది రోజుల పాటు వాడాలని వైద్యులు మందులు రాస్తున్నప్పటికీ ఒకటి రెండు రోజులకే మందులు అందుతున్నాయి. అంతేకాకుండా అన్ని రకాల మందులు లభించకపోవడం నిత్యకృత్యంగా మారింది. రోగులకు సరిపడా మందులు అందకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలంటే సాహసమే అన్నట్లుగా భావిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవుట్ పేషెంట్‌లుగా వచ్చిన వారి పరిస్థితి ఇలా ఉంటే అడ్మిట్ అయినవారి పరిస్థితి మరింత ఘోరంగా ఉంటోంటి. పేరుకు ప్రభుత్వ ఆసుపత్రులే అయినప్పటికి మందులకు మాత్రం వేల రూపాయలు ఖర్చుపెట్టుకోవాల్సి న పరిస్థితి నెలకొందని రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. వారాలతరబడి వాడాల్సి న మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో రోజులకు కూడా లభించడం లేదు. అదీ పూర్తిస్థాయి మందులు లభించడం లేదు. ఆరేడు రకాల మందులు రాస్తే అందులో రెండు, మూడు రకాలు మాత్రమే లభిస్తుండగా మితావి ప్రైవేట్ మెడికల్ షాపులలో కోనుగోలు చేసుకోవాల్సి న పరిస్థితి. అదేమని ప్రశ్నిస్తే మందులు స్టాక్ లేవు అనే సమాధానం. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇదే పరిస్థితి నెలకొంది. నగరంలో ప్రధాన దవాఖానలైన ఉస్మానియా, గాంధీలలోనూ రోగులు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రోగికి కనీసం 5వందలు వెచ్చించి మందులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రైవేట్ మందుల దుకాణాల వద్ద నిత్యం రోగులు క్యూలు కట్టే పరిస్థితి. ప్రభుత్వమే మందులు ఉచితంగా ఇవ్వగలిగితే ఇక్కడ ప్రైవేట్ మెడికల్ షాపులు ఎందుకుంటాయని ప్రశ్నిస్తున్నారు.

### అంచనాలకు మించి రోగులు రావడం.....

ఉస్మానియా, గాంధీ దవాఖానలలోఉన్న పడకలకు మించి రోగులు వస్తుండడం, కొన్నిసార్లు బెడ్‌లు కూడా దొరకనంతగా రోగుల తాకిడి ఉండడం జరుగుతుంది. ఈ ఆసుపత్రులకు టీజీఎంఎస్ ఐడీసీ మందులను సరఫరా చేస్తుంటుంది. కాగా కొన్నిసార్లు అత్యవసర పరిస్థితిలో కొంత శాతం మేరకు ఆసుపత్రి అధికారులు కవాల్సి న మందులను కొనుగోలు చేస్తుంటారు. అధికారుల అంచాలకు మించి రోగులు వస్తుండడంతో రోగులకు అవసరమైన మందులను సరఫరా చేయలేకపోతున్నాయి. ఉస్మానియాలో దాదాపు వెయ్యికి పైగా పడకలు ఉండగా 15వందలకు పైగా రోగులు వస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో కూడా ఉన్న పడకలకంటే రెట్టింపు రోగులు వస్తున్నారు. అంతేకాకుండా రోగాల సీజన్‌లో మరింత ఎక్కువ సంఖ్యలో రోగులు వస్తున్నారు. దీంలో రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉండడం లేదు. ఇదిలా ఉండగా కొందరు వైద్యులు ప్రైవేట్ మెడికల్ దుకాణాదారులతో లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకొని మందులు రాస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అందరు వైద్యులు కాకపోయినా కొన్ని విభాగాలకు చెందిన కొందరు వైద్యులు ఇలాంటివి చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా దొరికే మందులు రాయకుండా కేవలం ప్రైవేట్‌లో దొరికే మందులు రాస్తూ కాసులు రాల్చుకుంటున్నారని చెప్పుకుంటున్నారు.

గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. కొందరి స్వార్థం వల్ల పేద రోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మందులు కొనుగోలు చేయలేక నెల రోజులకు మందులు రాస్తే కేవలం వారం, పది రోజులకు మాత్రమే మందులు వాడుతుండడంతో రోగాలు తగ్గక సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

## ఉన్నతమైె ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి

**కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాస్‌రెడ్డి**

**దుబ్బాక, జులై 7, ప్రభాతవార్త:** ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు కోరారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ముత్యం రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రభుత్వ మోడల్ పాఠశాలను నిర్మించారని గుర్తు చేశారు. ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో సీట్ సాధించడం సంతోషమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దుబ్బాకలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఉద్యోగా నియామకాలతో పాటుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ సర్కార్ విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పక్షాలు ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకువిజయ్ రెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, తునికి సురేష్, చంద్రా రెడ్డి, గోపి, రాజి రెడ్డి, రమేష్ గౌడ్, సద్ది రాజిరెడ్డి, పరుశురాములు, సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఫించను 6వేలకు పెంచాలి

**ఆర్‌డిఓకు జిల్లా అధ్యక్షుల వినతి**

**నారాయణఖేడ్ టౌన్, జులై 6, ప్రభాతవార్త:** దివ్యాంగుల ఫించన్‌లను 6వేల రూపాయలకు పెంచాలని దివ్యాంగుల హక్కుల పోరాట వేదిక జిల్లా అధ్యక్షులు బస్వరాజ్‌పాటిల్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో బస్వరాజ్‌పాటిల్ పించన్‌ను 6 వేలకు పెంచా లని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లా డుతూ శాసన సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన హామి మేరకు ఆసరా పించన్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభు త్వం ఇస్తున్న 3 వందల రూపాలయను 3వేలకు పెంచాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటాయని, అందుకు పించ న్‌లను పెంచి ప్రజలకు ఆదుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంగం డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు ప్రకాష్‌రావు, కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఫోన్‌ను అందచేస్తున్న ఎస్‌ఐ

**నారాయణఖేడ్ టౌన్, జులై 6, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన నర్సింహగౌడ్ ఇటీవల జిల్లాలోని పటాన్‌చెరు బస్టాండులో తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకోగా శనివారం నారాయణఖేడ్ పోలీసులు బాధితుడికి ఫోన్‌ను అందించారు. ఫోన్‌ను పోగొట్టుకున్న నర్సింహగౌడ్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయగా పోలీసులు తనిఖీలు నిర్వహించి శనివారం బాధితుడు నర్సింహగౌడ్‌కు ఎస్‌ఐ చరణ్‌రెడ్డి సెల్ ఫోన్‌ను అందించారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ తీగలకు మరమ్మత్తులు

**నారాయణఖేడ్ టౌన్, జులై 7, ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలోని మంగల్‌పేటలో గృహాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ విద్యుత్ సిబ్బంది దగ్గరుండి మరమ్మత్తు పనులు చేయించారు. కాలనీ వాసులు విద్యుత్ తీగలతో కలిగే ప్రమాదాలను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి దృష్టికి తీసుకుపోగా విషయాన్ని ఎమ్మెల్యే వైస్ చైర్మన్‌కు సూచించగా దారం శంకర్ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

## మాజీ తాజా ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 7, ప్రభాత వార్త:** జడ్పీ చైర్మన్‌గా శరత్‌చంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీగా కర్రె జంగమ్మ గత ఐదేండ్లుగా చేసిన కొనియాడదగినవని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఆధ్వర్యంలో పదవీకాలం ముగిసిన తాజా ప్రజాప్రతినిధులకు సన్మా న కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ఇటీవల పదవీకా లం పూర్తి చేసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మలకు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్, పార్టీ నాయకులు చంద్రమోని మధు, మట్ట విష్ణుగౌడ్, బండిరాల శ్యా మ్, ఒరుగంటి సరళ, నల్ల రజిత, అంబటి సంధ్య, భద్రారెడ్డి, రాజ్‌కుమార్, సునీత, పర్వతంరాఘవాచారి, చెంచు నర్సింహ, సుధాకర్ పాల్గొన్నారు.

బదిలీ అయిన ఆరు మంది

## ఉపాధ్యాయులకు వీడ్కోలు..సన్మానాలు

**శామీర్‌పేట, జూలై 7, ప్రభాతవార్త** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన ఆరు మంది ఉపాధ్యాయులు బదిలీ కావటం తో వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలేశ్ అధ్యక్షతన బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సభను నిర్వహించారు. పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన వారిలో సుధాకర్, సుధాకర్‌రెడ్డి, రాంమో హన్, రాణి, రేష్మ, రాధికలను ఘనంగ సన్మానించి సత్కరించి అభినందిం చారు. ఉపాధ్యాయులు అందించిన సేవలను గుర్తించి కొనియాడారు. విద్యా ర్థులకు సేవలు విద్యాపరంగ అందించిన ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలిపారు. పాఠశాల చైర్మన్,పలువురు స్థానికులు,విద్యార్థులు బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించి అభినందనలు తెలిపారు. అదే విధంగ పాఠశాలకు బదిలీపై నూతనంగ విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు బాలేశ్, పాఠశాల చైర్మన్ కట్ట మీన, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, నాయకులు డాక్టర్ సింగం రామారావు, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, పూజారి రామాచార్యులు, ఉపాధ్యాయులు మరికృష్ణరెడ్డి, ప్రశాంత్, మంజులత, తిరుమల ప్రసాద్, పాల్గొన్నారు.

## ఫాతిమాపూర్ చర్చిలో ఎమ్మెల్సీ ప్రార్థనలు

**కొత్తూర్, జూలై 7, ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు ఆచరణీయ మని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కొత్తూ ర్ మండలంలోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతి థిగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ....తన గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, మాజీ ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారా యణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్యాయాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ ఆశోక్, మాజీ సర్పంచులు సత్తయ్య, రమేష్, ఆశోక్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ కళ్యాణ్, నర్సింహ్మారెడ్డి, దామోదర్‌రెడ్డి, బ్యాగరి రాజు, దేశాల బీమయ్య, సి టికెబుల్ వెంకటేశ్, బాలయ్య, మాజీ వార్డు సభ్యులు అల్వి న్‌రెడ్డి, సైమన్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, లౌర్ధ్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధా కర్‌రెడ్డి, యాగారెడ్డి, బాలశివరెడ్డి, సంసన్‌రెడ్డి, ఆరోగ్రరెడ్డి, కె. లౌర్ధ్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజారెడ్డి ఉన్నారు.

# ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు



గజమాలతో జగ్గారెడ్డిని సన్మానిస్తున్న కార్యకర్తలు

**సంగారెడ్డిబ్యూరో జులై 7.ప్రభాతవార్త:** సంగారెడ్డినియోకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, వారానికి ఒకరోజు సంగారెడ్డిలో ఉంటానని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.ఆదివారం జగ్గారెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని అయా మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఆయన ఐబిలో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో ఓడిపోయినందుకు ప్రశాంతంగా ఉందని,ఓడించినందుకు ప్రజలు,కార్యకర్తలు దిగులుపడాల్సిన అవసరంలేదని అన్నారు. ప్రజలకు జవాబుదారిగా ఉంటానని అన్నారు. కార్యకర్తలు నియోకవర్గంలో శాంతి బద్రతల రక్షణకు సహకరించాలని అన్నారు. తను ప్రతి నిమిషం ప్రజల బాగుకొరకేనని పాటుపడుతున్నానని అన్నారు.తాను స్వంత ఆస్తులు సంపాదించుకోలేదని గుర్తుచేశారు.రెండునెలల ఆనంతరం తానే సంగారెడ్డిలో ప్రజలకు వారంకు ఒకరోజు అందుబాటులో ఉంటానని,తన కొరకు నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని గాంధీభవనంకురావద్దని అన్నారు.జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ ఐటిటి, ఐబి,పాతబస్టాండ్,మదీన చౌరస్తా వరకు సాగింది. ఐబి వద్ద పెద్ద ఎత్తున జరిగిన వేడుకలలో నాయకులు,కార్యకర్తలు క్రేన్ ద్వారా గజమాలను వేశారు.సంగారెడ్డికి చేరుకున్న జగ్గారెడ్డికి బ్యాండు మేలాలలో స్వాగతం పలికారు.జగ్గారెడ్డి జన్మదిన వేడుకలకు జిల్లాలోని వివిద మండలాలకు చెందిన అభిమానులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో





పాల్గోన్నారు.పట్టణంలో పండుగ వాతవరణంలో జన్మదిన వేడుకలు జరిగాయి.

### సదాశివపేటలో..

**సదాశివపేట, జులై 7, ప్రభాతవార్త:** తెలంగణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) జన్మదిన వేడుకలు ఆదివారం 23వ వార్డు ఇంచార్జి కోడూరు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్‌ను కట్ చేసి జగ్గారెడ్డికి హ్యాపీ బర్త్‌డే చెప్పారు.



కేక్ కట్‌చేస్తున్న జగ్గారెడ్డి



జన్మదిన సమావేశంలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

## రేవంత్ ప్రభుత్వానికి విద్యపై శ్రద్ధ లేదు

**కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ కంబాలపల్లి పరమేష్**

**కడ్తాల్, జులై 07 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యపై ఏ మాత్రం శ్రద్ధ లేదని కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిపోయిన విద్యను పట్టించుకోకుం డా రాష్ట్రానికి మద్యానికి మంత్రి నియమించారు కానీ విద్యకు మంత్రిని నియమించలేదని మండిపడ్డారు. కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా భవనాన్ని ప్రారంభించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నా రు. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెల గడుస్తున్నా ఇంతవ రకు భవనాన్ని ఎందుకు ప్రారంభిస్తలేరని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్ మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలగడుస్తున్న నూతన కస్తూర్బా భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలపాలని డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజుల్లో పాఠశాలలను ప్రారంభించకపోతే బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడుతుందని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రారంభం కాక విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూనగర్ డిసిసిబి డైరెక్టర్ ఆమన్‌గల్ పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జర్పుల రాధాకృష్ణ చారిట బుల్ ట్రస్టు ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జర్పుల దశరథ్‌నా యక్, మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చిరాంనాయక్, డైరెక్టర్ లాయక్ అలీ, శీను తదిత రులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తథ్యం

**కల్వకుర్తి కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్**

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:** తెలంగాణ తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని కల్వకుర్తి నియోజకవర్గ టీడీపీ కోఆర్డీనేటర్ అండేకర్ యాదిలాల్ ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో ఇప్పటికీ సన్నగిల్లని విశ్వాసం మెండుగా ఉందని ఆయన అన్నారు. ఆదివారం యాదిలాల్ విలేకరు లతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుం దన్నారు. విజన్ 2020 నినాదంతో నారా చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్య మంత్రిగా 4వ సారి పదవిబాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు తొలిసారి రావడంతో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు ఆయన వివరించారు. బాబుకు జనసీరాజనంతో కార్యకర్తలు ఘన స్వాగతం పలకగా, ఎన్టీఆర్ భవనలో జరిగిన తెలంగాణ తెలుగుదేశంపార్టీ ఆత్మీయ కలయిక క్యాడ ర్‌లో మరింత నూతనోత్సహం తెచ్చిందని యాదిలాల్ ఆశాభావా న్ని వ్యక్తం చేశారు. ఏపీలో సాధించిన ఘన విజయం బాబు నాయకత్వం, టీడీపీ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని నిదర్శనమన్నారు. కాగా టీడీపీ ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుర్తి ప్రాంతం నుండి సీనియర్ నాయకులు కండెసత్యం, ఎంగలి శ్రీధర్, కండె భాస్కర్, పంచాక్షరీ, కోట రాములు, శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:** మానవాళి మనుగడ సాధించా లంటే వృక్షసంపదను పెంచాలని ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. పచ్చదనాన్ని పెంచడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని, అప్పుడే భూగోళంపై జీవరాశి ఉనికి కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన 1997-98 బ్యాచ్‌కు చెందిన పదవతరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కలుసుకుని యోగక్షేమాలు, చిన్ననాటి గుర్తులను జ్ఞప్తికి తెచ్చుకుని ఆనందంగా గడిపారు. అనంతరం పాఠశాలతో తమకు ఉన్న అనుబం ధాన్ని నెమరువేసుకుని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు. మొక్కల పెంపకాన్ని తమవంతు బాధ్యతగా స్వీకరిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వాటర్‌బాబా, గాజుల సురేష్, దశరథ్, ప్రవీణ్, రమేశ్, శ్రీను, రాజు, పర్వతాలు, బాలస్వామి, శ్రీనివాస్‌గౌడ్, గణేశ్, అంజీ, యాదగిరి, శ్రీధర్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మహంకాళీతల్లికి సుధీర్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి పూజలు

**ఘట్‌కేసర్, జూలై 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాలోని శ్రీమహంకాళీ అమ్మ వారిని ఆదివారం మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పీమాజీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్ వ్వనం మేరకు వారు అమ్మవారి దర్శించుకోగా నిర్వహకులు వారిని శాలువాలు కప్పి సన్మానించారు. మాజీ ఎంపిటిసిలు పులకంటి భాస్కర్‌రెడ్డి, కందుల కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయు లుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు మంచాల సుధాకర్, రడమల్ల బోజిరెడ్డి, పసు లాది నర్సింగ్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, సిద్దగోని నర్సింహ్మాగౌడ్, పాలడుగు సందీప్‌రెడ్డి, ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రథోత్సవంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిరెడ్డి

**పటాన్‌చెరు,జూలై 7,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోకవర్గంలో ఇస్నాపూర్ గ్రామం నందు పూరి జగన్నాథ్ రథోత్సవంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోలూకురి రాజశేఖర్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ప్రవీన్ యాదవ్, ప్రసాద్, కనకరాజు మరియు బిజెపి నాయకులు, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిగా కావ్య కృష్ణగౌడ్

**చేవెళ్ల, జులై 7 ప్రభాతవార్త :** కందవాడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కావ్య కృష్ణగౌడ్ రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మో ర్చా కార్యదర్శిగా నియమించద్దారు. రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలుగా దేవునిఎర్రవల్లి గ్రామం పద్మ మాణిక్యం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కావ్య కృష్ణగౌడ్ మాట్లా డుతూ.. నా మీద నమ్మకం ఉంచి నాకు జిల్లా మహిళా మోర్చా కార్యద ర్శిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డికి, మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షు రాలు శిల్పరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బి.రమాదేవి, సీనియర్ నాయకు లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి

**కడ్తాల్, జులై 7 ప్రభాతవార్త :** ఏఐసిసి నాయకులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్లకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడు రాజునాయక్ కుటుంబానికి, చరికొండ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు మృతులు కొత్తపల్లి జంగయ్య, చిందం గుండాలు కుటుంబాలను మాజీ ఎంపిపి పాలకుర్ల బుగ్గయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు మరణించడం ఎంతో బాధాకరమని అన్నారు. వీరందరి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ ప్రభుత్వ అండ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని ఏ సమస్య వచ్చిన మన కాంగ్రెస్ నాయకులు అందుబాటులో ఉంటారని ధైర్యం చెప్పారు. పిసిసి కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివా స్‌రెడ్డి, సేవాదళ్ లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, మాజీ ఎంపిటిసి అద్దాల రాములు, నాయకులు రామచందర్‌నాయక్, బాలరాజ్, కృష్ణనాయక్, సేవ్యానాయక్, పత్య, యాదయ్యగౌడ్, హీరాసింగ్, షాబుద్దిన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, క్యామ రాజేష్, భరత్ యాదవ్, లక్ష్మణ్, మహేష్, శ్రీను, చందు, రమణ, శ్రీశైలం, శంకర్, జగన్, చెన్నయ్య, రామ్ పాల్గొన్నారు.

## నారపల్లి, చౌదరిగూడలో విద్యుత్‌కు అంతరాయం

**ఘట్‌కేసర్, జూలై 7, ప్రభాతవార్త:** జాతీయ రహదారి వెడల్పు పనుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి విద్యుత్ ఏఈ వి.ప్ర దీప్‌కుమార్ తెలిపారు. నారపల్లి చౌరస్తా నుంచి సిపిఆర్ఐ గేటు-2 నుంచి అన్నో జీగూడ ఫ్లైఓవర్ వరకు ఉదయం 10 గంటల నుంచి 2 మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని తెలిపారు. నారపల్లి 33/11 ఉపకేంద్రం పరిధిలోని నారపల్లి ఇండస్ట్రీయల్ ఫీడర్, 11 కేవీ ప్రతాపసింగారం ఫీడర్ పరిధిలోని వెంకటాద్రిటౌన్‌షిప్, విజయపురికాలనీ, శివాజీనగర్, ఓయూకాలనీ, నారపల్లి, సప్తగి రికాలనీ, బాబానగర్, గణేశ్‌నగర్, దివ్యనగర్, మహాలక్ష్మిపురం, బాపూ జీనగర్, సాదత్‌ఆలీగూడ, కొర్రెముల, చౌదరిగూడ, వెంకటాపూర్, మక్తా, జోడిమె ట్ల, స్వర్ణగిరికాలనీలో నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తు న్నామని వినియోగదారులు తమకు సహకరించాలని ఏఈ ప్రదీప్‌కుమార్ కోరారు.

## గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు

**శామీర్‌పేట, జూలై 7, ప్రభాతవార్త** ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు వివిధ గ్రామాల్లో ఘనంగ జరిగాయి. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్, పోతాయిపల్లి, తూంకుంట గ్రామాల్లో ఎంఆ ర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం 30సంవత్సరాలను పురస్క రించుకుని కార్యక్రమాలను ఎంఆర్‌పిఎస్ నాయకులు నిర్వహిం చారు. ఆయా గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ జెండాలను ఆవిష్కరిం చారు. ఎంఆర్‌పిఎస్ మాదిగల హక్కుల కోసం ఎస్సీల ఎబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమాలను నిర్వహిస్తుం దన్నారు. అదే విధంగ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ పుట్టిన రోజును కూడ ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుపుకు న్నారు.



నాగల్‌గిద్దలో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

## నాగల్‌గిద్దలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**నాగల్‌గిద్ద, జులై 7, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆధివారం మొక్కులు నాటారు. ఈ సందర్భంగా బిజెపి, బిజేవైఎం మండల అధ్యక్షులు రాజశేఖర్, రమేష్‌యాదవ్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షిస్తూ చెట్లుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, న్యాయవాడి బస్వరాజ్, నాగ్‌శెట్టి పాటిల్, రాజ్‌కుమార్, రాజప్ప, అశోక్, సుధాకర్, అనిల్, తుల్సిరాం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**మనూర్, జులై 7, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్ విజయం సాధించాలని మహారాష్ట్రలోని పండరిపూర్‌లోని విఠల్ రుక్మిణ దేవుళ్లను మొక్కకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్ ఆదివారం తమ మొక్కును చెల్లించుకున్నారు. పార్టీ నాయకులతో కలసి పండరిపూర్‌కు చేరుకుని ఆలయంలో తన మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్, కిసాన్ గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

## న్యాల్‌కల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



న్యాల్‌కల్ జడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మా సమ్మేళనం జరుపుకుంటున్న విద్యార్థులు

**న్యాల్‌కల్, జులై 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో విద్యను అందుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. నాడు ఒక చోట చదువుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఆదివారం ఒక చోటుకు చేరుకుని కుశల ప్రశ్నలు వేసుకుని సరదాగా రోజంతా గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో అద్యాపక బృంధం పద్మయ్య, ఆకుల మీనా, నగేష్, విద్యార్థులు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరి, పి శ్రీకాంత్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు

**సంగారెడ్డి టౌన్, జులై 7, ప్రభాతవార్త:** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఇంటర్ విద్యార్హతతో ఉద్యోగాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. 3 జులై 2004 జనవరి 3 2008 మధ్య జన్మించి ఇంటర్ పూర్తి చేసుకున్న వారు ఉద్యోగానికి అర్హులన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన టిఆర్‌ఎస్‌ఎం

**నారాయణఖేడ్ టౌన్, జులై 7, ప్రభాతవార్త:** పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన టిఆర్‌ఎస్‌ఎం సర్వసభ్య సమావేశంలో మ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఆర్‌ఎస్‌ఎం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రావు, రమేష్‌రావు, రాజేందర్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ శెట్కార్, యంఏ నయిం, మహేందర్, ప్రకాష్, ప్రభాకర్, సర్దార్, జగదీశ్వర్‌రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నారాయణఖేడ్ టౌన్, జులై 7, ప్రభాతవార్త: జిఓ 121ను రద్దు చేసి పూర్వ విఆర్‌ఓల అనుభవాన్ని పరిశీలించి రెవిన్యూ శాఖలో పునర్‌నియామకం చేసుకోవాలని జెఎసి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి ఆదివారం వినతి పత్రం అందచేశారు. ఈ సదర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ 5700 మంది విఆర్‌ఓలకు ఉద్యోగ భద్రత, సర్వీస్, పదోన్నతులు ఇబ్బందులు కల్గకుండా వారికి రెవిన్యూ శాఖలో ఉద్యోగాలు పునరుద్దరించాలని వినతి చేశారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు బి అశోక్, అంజన్న, సత్యనారాయణ, శన్ముకం, గౌరక్‌రావు, ఈశ్వర్, సంపత్‌రెడ్డి, సునీల్ పాటిల్, రాములు, విష్ణు, ఖాదర్, ముగ్దుం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చేవెళ్ల సీనియర్ పాత్రికేయులు వెంకటేష్ సతీమణి మృతి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జులై 7 ప్రభాతవార్త :** చేవెళ్ల సీనియర్ పాత్రికేయులు(వార్త రిపోర్టర్) బేగరి వెంకటేష్ సతీమణి సం గీత శనివారం అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలు సుకున్న పలువురు ప్రముఖులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమా ర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సతనా రాయణరెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, డిసిఎంఎస్ చైర్మన్ కృ ష్ణరెడ్డి,తాండూర్ మాజీ ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్ రెడ్డిలు ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపి అంత్య క్రియల్లో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ యువనాయకులు వెంకటేష్ బాబు**

**చేవెళ్ల, జులై 7 ప్రభాతవార్త :** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు వెంకటేష్ బాబు అన్నారు. ఓంసాయిరాం గ్రామ సేవ సమితి వనస్థలిపురం వారి సౌజన్యంతో చేవెళ్ల మం డల పరిధిలోని అంతారం గ్రామంలో కాంగ్రెస్ యువనాయకులు వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా రోగులకు పలు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను గ్రామాల్లో నిర్వహించి మంచి మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, నాయకులు నరేందర్, లక్ష్మినారా యణ, సంజీవ కుమార్ , ఆంజనేయులు, రవి, కిషోర్, దయాకర్, నాగేష్, తరుణ్, సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

## మహ్మద్ సిరాజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సరికాదు: బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** అమెరికాలో ప్రపంచ కప్ గెలిచి దేశంలో గర్వంగా అడుగుపెట్టిన భారత జట్టు క్రికెట్ ఆటగాళ్ళకు వారి వారి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘన సత్కారాలు జరుగుతుంటే, హైదరాబాద్ ఆటగాడు మహమ్మద్ సిరాజ్‌ను పట్టించుకోకుండా తెలంగాణ ప్రభుత్వం విస్మరించడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అన్నారు. ఆదివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీ20 క్రికెట్ ప్రపంచ విజేతల్లో తమ తమ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహించిన వారిని ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులు అభినందిస్తూ ఘనంగా సత్కరిస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాజకీయాలకు ప్రాముఖ్యతనిచ్చి భారత పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను విస్మరించారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సిరాజ్‌ను ఘనంగా సన్మానించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలోని ప్రతీ నియోజక వర్గానికీ క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, జగదీశ్, భగత్, వినయ్, ప్రవీణ్, అర్జున్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

గొప్ప కవిత్వం కుప్పవేసిన కొన్ని ఊసులు

## ఇంకొన్ని ఊహలు పుస్తకం : కె.వి.రమణాచారి


ఓలేటి కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న రమణాచారి తదితరులు

**రవీంద్రభారతి, జూలై 7 ప్రభాతవార్త :** గొప్పకవిత్వం కుప్పవేసిన కొన్ని ఊసులు ఇంకొన్ని ఊహలు కవితా సంపుటి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ఈ సంపుటిలో స్వప్నం తొడిగితే ఊహ ఉనికిలోకి వస్తే ఊసులు మిగిలిపోతాయోమో... నెలవంక పయనం చవితినాటికే సాగింది... పున్నమినాటి పూర్ణశశాంకం లేకుండా ఉండింది అనే రీతిలో చెప్పిన 4 చరణాలు గొప్పగా రచించాడని కొనియాడారు. ఓలేటిలోని భగవత్ అంశ సదాశయం, సదాలోచన, సత్‌బుద్ధి, సదాశ అన్నారు. పార్వతీశం అంచెలం చెలుగా ఎదుగుతూ వస్తున్నారని, తన ప్రతీ పుట్టినరోజున ఒక పుస్తకా విష్కరణ చేసుకోవడం హర్షదాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, కిన్నెర ఆర్ట్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశమందిరంలో డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథిలు శైలజామిత్ర, ప్రేమామాన్వి, కందుకూరి రామకృష్ణ, మద్దాళి రఘురామ్, నగ్నముని తదితరులతో కలిసి ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం రచించిన కొన్ని ఊసులు-ఇంకొన్ని ఊహలు కవితా సంపుటిని ఆవిష్కరించి తొలిప్రతిని ప్రేమామాన్విని ఘనంగా సన్మానించి అంకితమిచ్చారు. అనంతరం రచయిత ఓలేటి దంపతులను ఘనంగా సత్కరించి 70వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు రాష్ట్రాలుగా విడిపోయినా ప్రజలంతా ఒక్కటే

- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి


మాట్లాడుతున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాలు డిడి పోయినా ప్రజలంతా ఒక్కటేనని అనంతపురం లోకసభ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి అన్నారు. ఆదివారం వాల్మీకి సామాజిక వర్గానికిచెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధినేత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వీడీ.రాజగోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టు తిమ్మప్ప, ఢిల్లీ వాల్మీకి ఆశ్రమం సభ్యుడు నారాయణ, రేపల్లె ప్రాంతానికిచెందిన కృష్ణా వాల్మీకి, సింగరేణి కాలనీలోయూనియన్ ప్రతినిధి మల్లన్న, ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారవేత్త గోపాల్, ప్రముఖ ఇఎన్‌టి వైద్యుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, జిఎస్‌ఐ రిటైర్డ్ అధికారి డిజి.వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి, కళారత్న బిక్కి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధిలకు పాల్గొన్న వారంతా ఎస్టీ అంశాన్ని ప్రధాన ఎజెండా తీసుకుని ముందుకు సాగాలని కోరగా సానుకూలంగా స్పందించి ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించడానికి తనవంతు కృషిచేస్తానని అంబికా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు.

## తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ఆవిర్భావం

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:** మహిళామూర్తులకు అండగా వారికి అండగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని వక్తలు పేర్కొన్నారు. మూడు తరాలవారి అభివృద్ధి కోసం ఆవిర్భవించిన అమ్మమ్మల సంస్థ తెలంగాణ స్త్రీసేవా సంస్థ అని అన్నారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జి.శోభా పేరిందేవి, డి.హేమలత ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భీమన్న సాహితీనిధి ఛైర్మన్ బోయి హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల యాక్టింగ్‌ఇంచార్జ్ వి.యతీంద్ర యాదవ్, తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ అధ్యక్షురాలు ఎస్ఆర్ఆర్. పి.రామచంద్రయ్య, అభినందన అంతర్జాతీయ మహిళా సంస్థ కార్యదర్శి డాక్టర్ ఇ.భవానీ, విశ్రాంత సీనియర్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బబి.వెంకటరాంరెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.మంగళ, విశ్రాంత సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎ.వి.రావు, లీగల్ అడ్వైజర్ ఇ.ప్రకాశ్‌రెడ్డి, తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు జి.భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి ఎన్.సంధ్యా, కోశాధికారి డి.శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సంగీత విద్వాంసురాలు లక్ష్మీరాంమూర్తి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బుచ్చిలక్ష్మి, మ్యూజిక్ టీచర్ దాసిక లలితలను సత్కరించారు.


కార్యక్రమంలో పాల్గొన్న హైమావతి భీమన్న, శోభాపేరిందేవి తదితరులు

# భవన కార్మికుల డిమాండ్ల సాధనకు 'చలో అసెంబ్లీ ముట్టడి'



మాట్లాడుతున్న మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్

**సైఫాబాద్, జూలై 7 ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో 'చలో అసెంబ్లీ ముట్టడి' ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన యూనియన్ హైదరాబాద్ జిల్లా 3వ మహాసభల ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులను గత ప్రభుత్వం కాజేసిన నిధులను తిరిగి రాబట్టి సంక్షేమ బోర్డు ఖాతాలో జమ చేయాలని, కార్మికులందరికి గుర్తింపు కార్డులను అందజేయాలని, కార్మికుల అడ్డాల వద్ద వసతులతో కూడిన షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుని పెన్షన్ మంజూరు చేయాలని, ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా చెట్టుకింద శ్రీనివాస్, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా మెహమ్మద్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా కె.కాశయ్య, కె.గణేష్, మఖ్బూల్, హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, సహాయ కార్యదర్శులుగా నాగరాజు, ఎన్.నర్సింహా, ఎం.డి.షరీఫ్, కోశాధికారిగా జి.శ్రీనివాస్ ఎన్నికైనారు.


కొమ్మినేని విజయలక్ష్మిలకు జీవన సాఫల్య పురస్కారాలను అందించిన దృశ్యం

## 'శ్రీనివాసంభజే' తిరుమల వేంకటేశ్వరుని మహిమల సారం

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:** విఖ్యాత ఆధ్యాత్మికవేత్త సామవేదం షణ్ముఖశర్మ ముందుమాట రాసి ఆవిష్కరించిన 'శ్రీనివాసం భజే' సంపుటి కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల వెంకటేశ్వరస్వామివారి మహిమల సారం అని వక్తలు పేర్కొన్నారు. 'శ్రీ శ్రీనివాసం భజే' పుస్తక పరిచయ మహోత్సవం కార్యక్రమం, డాక్టర్ కొమ్మినేని సత్యనారాయణ-డాక్టర్ కొమ్మినేని విజయ లక్ష్మిలకు జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం వేదవ్యాస ప్రచురణ సంస్థ నిర్వాహకులు, ప్రస్తుతం అమెరికా వాస్తవ్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ కేతరాజు పూర్ణిమ కామేశ్వరరావు, కేతరాజు వరలక్ష్మి ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గాయకుడు చింతలపూడి త్రినాథరావు అధ్యక్షతన వారిరువురు రచించిన శ్రీనివాసం భజే సంపుటి పరిచయ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు, విశ్లేషకులు వల్లీశ్వర్ మాట్లాడుతూ ప్రతివారూ చదువతగ్గ సంపుటి అని, అనునిత్యంపారాయణం చేయవలసిన సంపుటి అని అన్నారు. ఈ సందర్భంగా రచయితలకు సహకరించిన ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ కొమ్మినేని సత్యనారాయణ-డాక్టర్ కొమ్మినేని విజయలక్ష్మిలకు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. ఇదే వేదికపై సంపుటి ప్రచురణకు సహకరించిన ప్రముఖులను, రచయితలను సత్కరించారు. బ్రహ్మశ్రీ మోతుకూరు కృష్ణశర్మ(ఉప్పల్ రామాలయం వంశ పార్యంపర ధర్మకర్తలు), బ్రహ్మశ్రీ మారేపల్లి సూర్యనారాయణ (రుషిపీఠం ట్రస్ట్), ప్రముఖ పారిశ్రామికవేత్త జి.సత్యనారాయణరావు, మంథా కృష్ణారెడ్డి, సిఎల్.నరసింహారావు(ఎస్‌బిఐ విశ్రాంత ఉన్నతాధికారి), స్థపనాచార్యులు దేవీప్రసన్నశర్మ, కె.సత్యనారాయణ(ప్రముఖ వైద్యులు), యమునా పాఠక్ (సంఘ సేవకులు), మంత్రిప్రగడ రామకృష్ణశర్మ(రచయిత), కేతరాజు సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్రకు స్వాగతం


కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:** ఇస్కాన్ దేవాలయం ఆధ్వరయంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథస్వామికి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం రథయాత్ర పరిసరాలను శుభ్రం చేశారు. జగన్నాథ రథయాత్ర మనోహరమైన ఆచారాలలో విశదపరుస్తుందని కార్పొరేటర్ పావనీ వినయకుమార్ అన్నారు. ప్రతి ఒక్కటి సంప్రదాయంతో నిండి ఉంటుదని, ఈ యాత్ర అనేది ముగ్గురు దేవతల జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర ల సంకేత యాత్ర అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెపినేతలు సంయుక్త రాణి, ఆకుల సురేందర్, సాయికుమార్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, రఘుయాదవ్, వి.సాయి, మనీష్,ఉనిత్, దోనేటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు సమస్యల సాధనకు కృషి సాగించాలి

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:**

దేశంలో క్రైస్తవులంతా ఐక్యంగా సమస్యల సాధనకు కృషి సాగించాలని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఎఐసిఎఫ్) జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు అన్నారు. ఆదివారం ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఎఐసిఎఫ్) తెలంగాణ రాష్ట్ర నూతన కమటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గిడియోన్ బాబు ఎన్నికైనారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయరాజు మాట్లాడారు. గడియోన్ బాబు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం గడచిన 28 సంవత్సరాలుగా కృషిచేస్తోందని, తాను కూడా ఎలాగైనా సాధించి తీరుతానని అన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా బిషప్ డాక్టర్ జి.శామ్యూల్ జాన్, కోశాధికారిగా పి.సాల్మన్‌రాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా డాక్టర్ ఎస.అబ్రహ్మం, సీనియర్ అధ్యక్షులుగా ఎన్.ప్రదీప్, డాక్టర్ ఎస్.దయానంద్, బి.దేవసహాయం, రాష్ట్ర ఉప కార్యదర్శి వనితా అలెగ్జాండర్, సహా కార్యదర్శులుగా జాన్ సుందర్ రాజ్, కడియం కృపాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె.ప్రభాకర్, మాద్గుల వందనం, జిల్ల శాంతికుమార్, మీడియా కార్యదర్శిగా డాక్టర్ శామ్యూల్ సునీల్,ప్రచార కార్యదర్శిగా పాస్టర్ మెషాక్ పాల్ ఎన్నికైనవారిలో ఉన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా డాక్టర్ ఎ.నాగేంద్రకుమార్, డాక్టర్ రాజశేఖర్ చాట్ల, డాక్టర్ వి.సురేంద్రబాబు, డాక్టర్ డేవిడ్ కడారిలు వ్యవహరించారు.


అభివాదంచేస్తున్న తొలుపునూరి రమేశ్‌గౌడ్ తదితరులు

## గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఏర్పాటుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తాం

**చిక్కడపల్లి, జూలై 7 ప్రభాతవార్త:** గోల్కొండ కోటతో పాటు, ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన తెలంగాణ గౌడ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం నిర్ణయించింది. సమితి వ్యవస్థాపకుడు తొలుపునూరి రమేశ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి గౌడ కులస్తులు పాల్గొన్నారు. గోల్కొండ రాజైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను గోల్కొండ కోటలో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వంపై వత్తిడి తేవాలని సమావేశం నిర్ణయంచింది. ఈఅంశంపై రాష్ట్రముఖ్యమంత్రి అనుమోలు రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాన్ని ఇవ్వాలని, వచ్చే నెల ఆగస్టు 18న సర్దార్ సర్వాయిపాపన్న జయంతిఉత్సవాలను ఘనంఆ నిర్వహించాలని, అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలం, గ్రామలలో సమితి ఆధ్వర్యంలో కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకుని మరింత సేవాభావంతో ముందుకు వెళ్లాలని సమావేశంనిర్ణయించింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సమితి ప్రతినిధులు అరవింద్‌గౌడ్, నరేశ్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జగన్ గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సాయిబాబా గౌడ్, రవివర్మగౌడ్, సత్యంగౌడ్, బాలరాజుగౌడ్, నాగరాజుగౌడ్, ఉదయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌యాదవ్,లక్‌పతి యాదగిరిగౌడ్‌ను కలిసిన కృష్ణగౌడ్


పిసిసి ప్రధానకార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, చిత్రంలో పిసిసి కార్యదర్శి యాదగిరిగౌడ్

**హైదరాబాద్, జూలై 7 ప్రభాతవార్త :** ఇటీవల ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొలుపునూరి కృష్ణగౌడ్ మర్యాద పూర్వకంగా ఆదివారం పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌ను కలిశారు. ఈ భేటిలో అంబర్‌పేట నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌ను కృష్ణగౌడ్ శాలువతో సత్కరించారు. అనంతరం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాత, కొత్త అనే తేడా లేకుండా పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో అందరూ సమన్వయంగా కష్టించి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. లక్‌పతి యాదగిరిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా పనిచేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. తొలుపునూరి కృష్ణగౌడ్ మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ బోర్డు మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి,జూలై 7, ప్రభాతవార్త :** జంగారెడ్డిపల్లిలో కల్వ కొలు మహేష్ మరణించడం జరిగింది. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకుర్ ప్రభాకర్‌రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంఘీ భావం తెలిపి మరియు వారి నాన్న జంగయ్యను హోదార్చి వారి కుటుంబానికి 3000 రూపాయలు హార్థిక సహాయం అందించడం జరిగింది.


సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద ఫలారం బండి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనిల్‌కుమార్‌యాదవ్(కాంగ్రెస్)

# ఎబిసిడి వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటం..

### కుత్బులాన్లపూర్‌లోఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**నిజాంపేట్, జూలై 7, ప్రభాతవార్త :**

మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో ఏసీబీడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయినగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడే సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం మాదిగలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఇతర అవకాశాలనఉ భారత రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్ల ప్రాదిపదికన అందించాలనే సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న పోరాటం న్యాయపరమైందన్నారు. 30ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో వికలాంగులు, వృద్ధులు పొందుతున్న పెన్షన్లతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు.

అధికార ప్రభుత్వాలు తన ఉనికిని చాటుకునేందుకు మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుందే తప్పా వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలను ఇతర అవకాశాలను అమలు పచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్లమెంట్‌లో ఏబీసీడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి 12శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడిగా ఉండేలా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడి వర్గీకరణ ఆమోదించి అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిక దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి.మల్లికార్జున్, ఎం.శ్రీను, బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి, కేసిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, కార్యకర్తలు భారతి, లక్ష్మీ, జహంగీర్, ఉప్పలయ్య, ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన లారీ..

## మహిళ మృతి

**దుండిగల్, జూలై 7 ప్రభాతవార్త:** వేగంగా దూసుకువచ్చిన టిప్పర్ లారీ వెనుక నుండి బైక్‌ను ఢీకొట్టడంతో మహిళ మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ జిల్లా, వెల్దుర్తి మండలం, యశ్వంత్‌రావుపేట గ్రామానికి చెందిన చాకలి భూమయ్య, నాగమణి(38) దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ఐడిఏ బొల్లారంలో నివాసం ఉంటున్నారు. దంపతులు ఇరువురు కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ఈనెల 6న వ్యక్తిగత పనులు నిమిత్తం భూమయ్య,నాగమణి దంపతులు యాక్టివా బైక్(టిఎస్08జెఎక్స్2329)పైన నర్సాపూర్ వెళ్లి పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం గండిమైసమ్మ బయలుదేరారు. గాగిల్లాపూర్ పరిధి ఖాజీపల్లి ఎక్స్‌రోడ్డు దాటగానే వెనుక నుండి వేగంగా దూసుకువచ్చిన టిప్పర్‌లారీ(టిఎస్08యుడి0666) వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడిపోయిన నాగమణిపై నుండి టిప్పర్ లారీ టైర్లు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందగా భూమయ్య గాయాలపాలైయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**ఉప్పల్, జూలై 7 ప్రభాతవార్త :** ఆర్థిక సమస్యలతో ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ న్యూగోఖలేనగర్‌లో నివసించే జోషి రవికుమార్ 40 నాగోల్‌లోని కియా మోటర్స్ కంపెనీలో సీనియర్ సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అయితే శనివారం డ్యూటి ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత భార్య నిషా జోషిని భోజనం ఏమి సిద్దం చేశారని ప్రశ్నించాడు. భార్యభర్తల మధ్య కొంత వాగ్వివాదం జరిగి ఆమె ప్లేట్ రేడీ చేసేందుకు వంట గదికి వెళ్లగా మృతుడు పడక గదిలోకి వెళ్లాడు. అనంతరం లోపల తాళం వేసుకున్నాడు. రాత్రి 10.30 గంటల వరకు కూడా రాకపోవడంతో ఆమెను అనుమానం వచ్చి పక్కనే ఉన్న భవనం నుంచి చూడగా రెడ్‌కలర్ చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో ఆమె బందువులకు సమాచారం ఇచ్చి తలుపులు పగులగొట్టి అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**ఉప్పల్, జూలై 7 ప్రభాతవార్త :** ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ చిలుకానగర్ కుమ్మరికుంటకు చెందిన కర్నాటి నరేందర్‌రెడ్డి అలియాస్ నవీన్ 29 కూలీ పనిచేసి జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా దొంగతనాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఉప్పల్ పిఎస్ పరిధిలో ఆటో దొంగతనం చేయడంతో పోలీసులు పంజకం ప్రకారం వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నం

**మూసాపేట, జులై 7, ప్రభాతవార్త :** ఓ మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. కెపిహెచ్‌బి సిఐ వెంకటేశ్వరరావు కథనం ప్రకారం... మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ఓ మహిళ మానసికస్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో చెప్పకుండా నగరానికి వచ్చింది. కూకట్‌పల్లి కెపిహెచ్‌బి టెంపుల్ బస్‌స్టాప్‌లో కుమారుడితో కలిసి ఉంది. ఒంటరిగా ఉన్న మహిళను గమనించిన ఆటో డ్రైవర్ బంటి (30) ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. మహిళ కేకలు వేయడంతో స్థానికులు గమనించి కెపిహెచ్‌బి పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు బంటిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ

### 40 తులాల బంగారం, లక్ష రూపాయలు నగదు అపహరణ

**ఎల్.బి.నగర్, జూలై 7 ప్రభాతవార్త:** గేటెడ్ కమ్యూనిటీలో దింగలు చోరబడి దోచుకెళ్లారు. పటిష్ట బందొబస్తు ఉన్నప్పటికీ దింగలు ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు, నగదు దూసుకెళ్లారు. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ జయపురి కాలనీ సమీపంలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్ లో శనివారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన రెండు విల్లాస్ లో తలుపులు తాళాలు పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. విల్లా నెంబర్ 89 లో ఉండే పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులతో తీర్థ యాత్రకు వెళ్లారు. ప్రయాణంలో ఉండగా సమాచారం తెలుసుకొని ఆదివారం ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో దాచి ఉంచిన 40 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు దింగలు దొచుకెళ్ళినట్లు పురుషోత్తంరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా విల్లా నెం. 22లో కూడా వారు దింగతనానికి యత్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో బయట సీసీ కెమెరాలు పని చేయడంలేదని పోలీసుల పరిశీలనలో తేలింది. డీసీపీ ప్రవీణ్ కుమార్, ఏసీపీ కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు వివరాలు సేకరించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించడంతోపాటు స్పెషల్ టీం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పార్థీ గ్యాంగ్ గా పోలీసులు, స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులక్రితం నగర శివార్లో పోలీసుల కాల్పుల నుండి తప్పించుకున్న అంతరాష్ట్ర పార్థీ గ్యాంగ్ సభ్యులు ఈ దింగతనానికి పాల్పడి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

### ఆర్టీసీ బస్సు బీభత్సం.. నలుగురికి తీవ్ర గాయాలు..

**జీడిమెట్ల, జూలై 7, ప్రభాతవార్త :** హైదరాబాద్లఓని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు డివైడర్‌ను ఢీ కొట్టిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. బస్సు ప్రమాదంతో బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి సూరారం వరకు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

## ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన యువకుడు

### సకాలంలో స్పందించి ఒక ప్రాణం కాపాడిన పోలీసులు..

**కొంపల్లి, జూలై 7, ప్రభాతవార్త :** చెరువులో దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ఓ వ్యక్తిని సకాలంలో స్పందించి ప్రాణం కాపాడిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 11:30 గంటలకు రాజీవ్ గాంధీకి చెందిన సాయి నరేష్(23) వృత్తిపరంగా డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లికి చెందిన అతను తన భార్య రాణితో గొడవపడి బాచుపల్లిలోని భైరవుని చెరువు నందు దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సమాచారం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తెలుపగా వెంటనే స్పందించిన బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సత్యపాల్ రెడ్డి వెంటనే వెళ్లి అతనిని ప్రాణాలతో కాపాడాడు. తర్వాత భార్య భర్తలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇద్దరికీ కౌన్సిలింగ్ చేయగా ఇకపై మంచిగా ఉంటామని హామి ఇవ్వడంతో ఇద్దరిని వాళ్ల ఇంటికి పంపించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 168 మంది పట్టివేత

హైదరాబాద్, జూలై 07, ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 168 మంది వాహనదారులు సైబరాబాద్ పోలీసులకు చిక్కిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆల్కాహాల్ పరీక్షలు నిర్వహించగా, 134 మంది ద్విచక్రవాహనదారులు, 14 మంది ఆటో డ్రైవర్లు, బస్సులతో సహ 19 మంది ఫోర్‌వీలర్ నడిపేవాళ్ళూ, ఒక హెవీ వెహికిల్ డ్రైవర్ పోలీసులకు పట్టుబడ్డారు. వీరి వాహనాలు సీజ్ చేసిన పోలీసులు, కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు చేసినవారిని ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి రోడ్డు ప్రమాదానికి కారకులైతే, భారతీయ న్యాయసంహిత ప్రకారం సెక్షన్ 105 కింద 10 ఏళ్ళ జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని తెలియజేశారు.